మన ప్రజాప్రతినిధి దినపత్రిక

మంగళవారం,ఫిబ్రవరి4 2025



# నలభైరెండు పతకాలు సాధించిన పోలీస్ క్రీడాకారులను అభినందించిన పోలీస్ కమిషనర్




మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక ఖమ్మం జిల్లా :పోలీస్ కమిషనర్ కార్యాలయం ఖమ్మం తెలంగాణ రాష్ట్ర 3 వ పోలీస్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్-2025 లో 42 పతకాలు సాధించిన పోలీస్ క్రీడాకారులను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అభినందించారు. కరీంనగర్‌లోని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో జనవరి 28 నుంచి ఫిబ్రవరి ఒకటో తేదీ వరకు జరిగిన క్రీడాపోటీల్లో 29 క్రీడాంశాలకు 20 పోలీస్ జోన్‌ల నుంచి సుమారు 2400 క్రీడాకారులు పోటీలలో పాల్గొన్నారు. కరీంనగర్ నగరంతో పాటు సమీప ప్రాంతాల్లోని 12 వేదికల ద్వారా ఈ క్రీడాపోటీలను నిర్వహించారు. కబడ్డీ, వాలీబాల్, అథ్లెటిక్స్, హ్యాండ్ బాల్, రెజ్లింగ్, షటిల్, బ్యాడ్మింటన్, జూడో, వెయిట్ లిఫ్టింగ్, పవర్ లిఫ్టింగ్, షటిల్ టెన్నిస్, టేబుల్ టెన్నిస్ తదితర పోటీలు పతకాలు సాధించారు. ఓవరల్ చాంపియన్ షిప్ మూడవ స్దానంలో భద్రాద్రి జోన్ నిలిచింది. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ...ఇదే క్రీడస్పూర్తిలో జాతీయ స్దాయి పోలీస్ స్పోర్ట్స్ మీట్ లో పతకాలు సాధించాలి అకాంక్షించారు. పోలీసు ఉద్యోగమనేది ఎన్నో సవాళ్లతో కూడుకున్నదని, ఒత్తిడిని అధిగమించేందుకు ఇలాంటి క్రీడలు దోహదం చేస్తాయన్నారు. మహిళా ఉద్యోగులు సైతం రాష్ట్ర పోటీల్లో ఉత్సాహంగా పాల్గొని పతకాలు సాధించారని తెలిపారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ (ఏఆర్) కుమారస్వామి, విజయబాబు, ఏసీపీ (ఏఆర్) నర్సయ్య, సుశీల్ సింగ్ పాల్గొన్నారు.

# పేద కుటుంబానికి ఆర్థిక సహాయం


మనప్రజాప్రతినిధి//నకిరేకల్: నల్గొండ జిల్లా నార్కట్పల్లి మండలం అక్కనపల్లి గ్రామానికి చెందిన మంద దశరథ అనారోగ్యం కారణంతో మరణించడంతో అక్కనపల్లి గ్రామానికి వెళ్లి తన ఇద్దరు పిల్లని దగ్గర తీసుకొని వారితో మాట్లాడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం చేసిన పవన్ సాయి హాస్పిటల్ అధినేత డాక్టర్ ఆలేటి శ్రీనివాస్ గౌడ్ ఈ విధంగా మాట్లాడుతూ కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకుంటానని చెప్పడం జరిగింది, ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉమ్మడి నల్గొండ జిల్లా కోఆర్డినేటర్ బోడ సునీల్ మాదిగ. బట్ట శీను మాదిగ. కారుపాటి నాగర్జున. కారుపాటి అంబేద్కర్. లోడే బద్రి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగి



-చేసిన డాక్టర్ ఆలేటి శ్రీనివాస్ గౌడ్

# బ్రహ్మోత్సవాలకు ఆహ్వానం







మనప్రజాప్రతినిధి// అన్నమయ్య జిల్లా:అన్నమయ్య జిల్లా జనసేన పార్టీ అభిమాని... కువైట్ లో.. మన భారతదేశ అభిమాని.. జీలకర్ర మురళి రాయల్.. ఆయనకు తగిన సహాయ. ప్రతి ఒక్కరిని ఇలాగే ఆదుకుంటున్న మన తెలుగు బిడ్డ జీలకర్ర మురళి రాయల్ ఆంధ్ర ప్రదేశ్ అన్నమయ్య జిల్లా... నందలూరు మండలం కుంపినిపురం గ్రామం (మిద్దిలి )లో రేపు నెల అనగా పిబ్రవరి 5వ తేదిన జరగబోయే బ్రమోత్సవాలు భాగంగా బండలాగుడు పోటీలకు 4వ బహుమతి గా 20 వేలు రూపాయలు విరాళం అందించిన మీ జిలకర మురళి రాయల్.జనసేన పార్టీ అన్నమయ్య జిల్లాఇండియన్ ఎంబసి తెలుగువారి సేవకులు కువైట్

# చిత్రపటానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



మనప్రజాప్రతినిధి//హాలియా: హాలియా మున్సిపాలిటీ, ఇబ్రహీంపేట 1వ వార్డుకు చెందిన పేరూరి కొటయ్య ఇటీవల గుండెపోటుతో మరణించడం వలన వారి నివాసానికి వెళ్లి చిత్రపటానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన నాగార్జునసాగర్ మాజీ శాసనసభ్యులు నోముల భగత్ కుమార్ మాజీ ఆప్కాబ్ చైర్మన్ యడవల్లి విజయేందర్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు యడవల్లి మహేందర్ రెడ్డి ఈ కార్యక్రమంలో చాపల సైదులు, సురబి రాంబాబు, చాపల వెంకన్న, చాపల మహేష్, జాల సైదులు,నాదేండ్ల నర్సింహా, గోగు అచ్చాలు, గోగు నవీన్, నల్లబోతు బాలయ్య, లింగాల రాంబాబు, లింగాల మహేష్, నల్లబోతు శంకర్,నల్లబోతు కాశయ్య తదితరులు పాల్గొన్నారు

# బీఆర్ఎస్ పార్టీ ఇన్సూరెన్స్ చెక్కును అందజేసిన మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్



మనప్రజాప్రతినిధి//హాలియా: హాలియా మున్సిపాలిటీ, 1వ వార్డు, ఇబ్రహీంపేట గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త లింగాల సత్యం గారు గత కొన్ని రోజుల క్రితం ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో మరణించారు. వారు భారత రాష్ట్ర సమితి పార్టీ యొక్క క్రియాశీలక సభ్యత్వం పొందడం వలన వారికి మంజూరైన బిఆర్ఎస్ పార్టీ ఇన్సూరెన్స్ చెక్కును ఈరోజు నాగార్జునసాగర్ మాజీ శాసనసభ్యులు నోముల భగత్ కుమార్ రాష్ట్ర మాజీ ఆప్కాబ్ చైర్మన్ యడవెల్లి విజేందర్ రెడ్డి వారి కుటుంబ సభ్యులకు ?2,00,000/- (రెండు లక్షల రూపాయల) చెక్కును అందజేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు యడవెల్లి మహేందర్ రెడ్డి, చాపల సైదులు, సురబి రాంబాబు, చాపల వెంకన్న, చాపల మహేష్, జాల సైదులు,నాదేండ్ల నర్సింహా, గోగు అచ్చాలు, గోగు నవీన్, నల్లబోతు బాలయ్య, లింగాల రాంబాబు, లింగాల మహేష్, నల్లబోతు శంకర్,నల్లబోతు కాశయ్య తదితరులు పాల్గొన్నారు.

# లర్నర్స్ ప్లే స్కూల్ లో ఘనంగా వసంత పంచమి వేడుకలు

సిద్ధిపేట//మనప్రజాప్రతినిధి: ప్లే స్కూల్ లో ఘనంగా వసంత పంచమి వేడుకలు సిద్దిపేట పట్టణంలో గల టైనీ లర్నర్స్ ప్లే స్కూల్ లో ఘనంగా వసంత పంచమి వేడుకలు నిర్వహించడం జరిగింది.పాఠశాల యాజమాన్యం ఆధ్వర్యంలో చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహించడం





జరిగింది.కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ లక్ష్మీ భవాని.. ఉపాధ్యాయినులు...తల్లిదండ్రులు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ప్రజా అర్జీలను వెంటనే పరిష్కరించాలి

మనప్రజాప్రతినిధి//ఖమ్మం జిల్లా:స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీజ ప్రజావాణిలో వచ్చిన అర్జీలను వెంటనే పరిష్కరించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్, డిఆర్వో ఏ. పద్మజ, డిఆర్డీవో సన్యాసయ్య లతో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రజావాణికి సంబంధించి వచ్చిన ప్రతి అర్జీనీ పరిశీలన చేసి పెండింగ్ లో లేకుండా వెంటనే పరిష్కరించాలని అన్నారు. రఘునాథపాలెం మండలం చింతగట్టు రెవెన్యూ గ్రామానికి చెందిన కే. ద్రౌపది గ్రామంలో తనకు ఒక ఎకరం 15 గుంటల వ్యవసాయ భూమి ఉందని, ఆ భూమికి రైతు భరోసా డబ్బులు, ఉపాధి హామీ కూలీ డబ్బులు, గ్యాస్ సబ్సిడీ డబ్బులు తెలంగాణ గ్రామీణ వికాస్ బ్యాంక్ నందు జమ కాగా, బ్యాంకు వారు ఆ డబ్బులను రుణం క్రింద నిలిపివేయడం జరిగిందని, ఆ డబ్బులు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, లీడ్ బ్యాంక్ మేనేజర్ కు రాస్తూ వెంటనే పరిశీలించి సమస్య పరిష్కరించాలని అదనపు కలెక్టర్ తెలిపారు.





రఘునాథపాలెం మండలం మంచుకొండ గ్రామానికి చెందిన సి.హెచ్. మట్టయ్య తనకు జారీ చేసిన సదరం సర్టిఫికెట్ లో పేరు తప్పుగా నమోదయిందని, దీని వల్ల తనకు ఫించన్ రావడం లేదని, తనకు ఫించన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, డిపిఎం చేయూతకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.ఖమ్మం నగరం విడిఓస్ కాలనీకి చెందిన ఎస్. ప్రసాద్ రెడ్డి కలెక్టర్ కార్యాలయంలోని సిబ్బంది నిర్లక్ష్యం వల్ల తనకు నాలుగో విడతలో రుణమాఫీ కాలేదని, రుణమాఫీ పూర్తి చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా సహకార అధికారికి రాస్తూ పరిశీలించి చర్యలు తీసుకోవాలని అన్నారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి ఏ. అరుణ, తదితరులు పాల్గొన్నారు.

# నర్సాపూర్ లో ప్రధానమంత్రి మోడీ దిష్టిబొమ్మ దహనం..

**-బడ్జెట్ లో తెలంగాణకు నిధులు కేటాయింపు చేయకపోవడంపై నిరసన**

**-ఆందోళనలో పాల్గొన్న జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్,**

**- టీపిసిసి ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి,జిల్లా గ్రంథాలయ చైర్మన్ సుహాసిని రెడ్డి , మహిళా జిల్లా అధ్యక్షురాలు,**



మనప్రజాప్రతినిధి//చేగుంట: కేంద్ర ప్రభుత్వం బడ్జెట్లో తెలంగాణకు నిధులు కేటాయించకపోవడంపై కాంగ్రెస్ నాయకులు ప్రధానమంత్రి మోడీ దిష్టిబొమ్మను నర్సాపూర్ లో దహనం చేశారు. సోమవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నర్సాపూర్ పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించి ప్రధానమంత్రి మోడీ దిష్టిబొమ్మను దహనం చేశారు. తెలంగాణ నుంచి బిజెపికి చెందిన కేంద్ర మంత్రులు ఉన్న బడ్జెట్ తీసుకురావడంలో విఫలమయాలని వారు ఆరోపించారు. తెలంగాణకు నిధులు కేటాయించకుండా కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని ఆరోపించారు. రాష్ట్రానికి చెందిన బిజెపి ఎంపీలు నిధులు రాకపోయినా నోరు ఇవ్వడం లేదని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యంపై ప్రజలకు తెలిపేందుకే నిరసన కార్యక్రమం చేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమం లో నియోజకవర్గం లో ఉన్న వివిధ మండలలా అధ్యక్షులు, చేగుంట మండల అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్, వివిధ సంఘాల జిల్లా నాయకులు, మండల నాయకులు, సినియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గున్నారు